MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 14-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రాజకీయాలకు అతీతంగా బీసీ ప్రభంజనం

## రోజురోజుకూ పెరుగుతున్న బీసీ నేతల మద్దతు



మే 24 న జరగనున్న బీసీ ప్రభంజనం సభకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది అని బీసీ ప్రభంజనం నాయకులు పేర్కొంటున్నారు. తాజాగా బుధవారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసిన బీసీ ప్రభంజనం నాయకులు బీసీ ప్రభంజనం సభకు రావాలని కోరారు. తెలంగాణ ఉద్యమ నాయకులు, బీసీ వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ వేత్త,

మాజీ మంత్రి ఈటెల రాజేందర్ బీసీ ప్రభంజనం సభకు హాజరు అవుతారని బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ తెలిపారు. మే 24 న ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్స్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు ఇప్పటికే పలువురు బీసీ రాజకీయ పార్టీల నేతలు హాజరు అవుతారు అని హామీ ఇచ్చారు అని ఆయన వివరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.

బీసీ ప్రభంజనం సభకు ఎంపీ ఈటెల రాజేందర్ రావడం సభకు ధైర్యాన్ని ఇచ్చింది అని బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ అభిప్రాయపడ్డారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పరిధిలో ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీసీ ప్రభంజనం జరగడం ఈ సభకు ఎంపీ ఈటెల రాజేందర్ రావడం ప్రభంజనం సభకు ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీ ప్రభంజనం ఈటెలకు ఆహ్వానం సత్యనారాయణ, కిషన్ ల విజ్ఞప్తి

బీసీ ప్రభంజనం సభకు హాజరు కావాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ను బీసీ ప్రభంజనం నాయకులు ఉప్పు సత్యనారాయణ, జాల కిషన్ లు ఆహ్వానించారు. బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ, టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. మే 24 న ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్స్ లో జరగనున్న బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎంపీ రాజేందర్ కు విజ్ఞప్తి చేశారు.



# ఆధ్యాత్మిక శోభితం.. ప్రతిష్ఠాపన మహోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం

### రామన్నపేటలో అట్టహాసంగా విగ్రహ ప్రతిష్ఠాపన



# రైతుల చెమటను దోచుకుంటే ఉపేక్షించం: కలెక్టర్ రాహుల్ శర్మ





# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

- -ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెరిగింది...
- -ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చూడాలి...
- -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు

నాణ్యమైన బోధన మెరుగైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో మున్సిపల్ చైర్మన్,సర్పంచ్, వార్డు మెంబర్ లకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యా శాఖ ద్వారా నిర్వహిస్తూన్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు...

# దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం కృషి చేయాలి

## -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి జిల్లా,మే 13, క్రైమ్ మిర్రర్ :** ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రోజుకొక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులను పూర్తి చేసుకుని అభివృద్ధి పథంలో ముందుండేలా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద జిల్లాలో పాఠశాలల లోని మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ , అదనపు తరగతి గదులు, తదితర మరమ్మత్తులు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కిచెన్ షెడ్, సోలార్ ఫెన్సింగ్, తదితర పెండింగ్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ హాస్టల్స్ లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్నేషనల్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మెరుగుపరచడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి పేద విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో కూడా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.విద్యతో ఏదైనా సాధ్యం అవుతుందని,ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలలకు అనేక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అందులో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందన్నారు. జూన్ 2 నుండి ప్రీ- ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులందరికీ ఉదయానే అల్పాహారం, పాలు, జావ వంటివి అందించడం జరుగుతుందని తదనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని అన్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా ఉత్తీర్ణత ఫలితాలు విద్యార్థులు సాధించారన్నారు. అందుకు గాను ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఉపాధ్యాయులు ఉన్నారని వారిని కొనియాడారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... మన జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు వచ్చాయని ,గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చూడాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతుల సదుపాయాలు, మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అల్పాహారం, రాగి జావా, మధ్యాహ్నం భోజనంలో మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయడం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో ఒకే ప్రాంగణంలో ప్రీ -ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాను అందించడం జరుగుతుందని,ఆధునిక వసతులు, క్రీడా ప్రాంగణాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వేదికలుగా మారుతున్నాయని అన్నారు.జిల్లాలో భవిత సెంటర్లు ఉన్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్లో నిరంతరం పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్ నియమించడం జరిగిందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు విద్యార్థులతో పాటు భోజనం కూడా రుచి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జనాభా గణన జరుగుతుందని, జిల్లా ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు సహకరించాలని , ఈ దాటా వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి లబ్దిచేకూరుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు.

### విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు . విద్యార్థులు ప్రవేట్ పాఠశాలకు వెళ్లకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగాస్థానిక ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారులు,సర్పంచ్ లఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలామణి, సర్పంచులు, కౌన్సిలర్లు సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభితం.. ప్రతిష్ఠాపన మహోత్సవం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ధార్మిక కార్యక్రమాలతో లోక కల్యాణం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ పరిధిలోని రామన్నపేటలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు, సింహ వాహన, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 50,000 విరాళాన్ని అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో ముగిశాయి. ఉదయం 9:24 గంటలకు సుముహూర్తాన వేద మంత్రోచ్ఛారణల మధ్య యంత్రస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల ప్రతిష్ఠాపన, నేత్రోన్మీలన, ప్రాణప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

మంత్రి పర్యటనతో రామన్నపేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతిష్ఠా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, రామన్నపేట పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల చెమటను దోచుకుంటే ఉపేక్షించం: కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** రైతులు తీసుకొచ్చిన ధాన్యం, మక్కజొన్న కొనుగోళ్లలో తాలు, తడక పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం సహించబోమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ధాన్యం, మక్కల కొనుగోళ్లపై రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డీఆర్డీఓ, సహకార, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రవాణాలో జాప్యం లేదా ఆటంకాలు కల్పిస్తే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇదే చివరి హెచ్చరిక అని స్పష్టం చేశారు. రైతులకు 48 గంటల్లో నగదు జమ అయ్యేలా కొనుగోలు జరిగిన వెంటనే ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాల నివేదికలను తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్డీఓ వసంతకుమారి, పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, వ్యవసాయ అధికారి బాబూరావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డీఆర్డీఓ బాలకృష్ణ, సహకార అధికారి వాలియా నాయక్, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా బీసీ ప్రభంజనం

## రోజురోజుకూ పెరుగుతున్న బీసీ నేతల మద్దతు

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్ :** రాజకీయాలకు అతీతంగా నిర్వహించనున్న ఈ సభ బీసీ వాదాన్ని బలోపేతం చేయడానికి దోహద పడుతుంది అని సత్యనారాయణ, కిషన్ లు వివరించారు. అఖిలపక్షం నుంచి అన్ని ప్రధాన రాజకీయ పార్టీల బీసీ నాయకులు హాజరు అవుతున్నారు అని ఎంపీ రాజేందర్ కు బీసీ ప్రభంజనం నేతలు తెలిపారు. జనాభా ప్రాతిపదికన అన్ని ఎన్నికల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభంజనం నాయకులు ఎంపీ కి వివరించారు. అన్ని పార్టీలకు చెందిన బీసీ నేతలతో పాటు బీసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, మేధావులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారు అని బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీలు ప్రాణ త్యాగం చేశారని ఎల్బీనగర్ కేంద్రంగా జరిగిన ఉద్యమంలో బీసీల ముద్దు బిడ్డలు శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య వంటి వారు ఉన్నారు అని బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ వివరించారు. వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఎస్సీ ఎస్టీ బీసీ జెఏసి కన్వీనర్ తెలంగాణ వెంకన్న డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పెంచడానికి మద్దతు ఇస్తున్నారు కానీ చట్టపరంగా బీసీ బిల్లు ఎందుకు ఆమోదం పొందడం లేదని ఆయన ప్రశ్నించారు. బహుజనుల రాజ్యం కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకం కావాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విదేశీ ఉద్యోగాలకు మందమర్రిలో శిక్షణ





**జూన్ 10 నుంచి టామ్‌కామ్ తరగతులు**

**పట్టుదలతో ముందుకొస్తే ప్రభుత్వ ప్రోత్సాహం : మంత్రి వివేక్ వెంకటస్వామి**

మందమర్రి, మే 13 (క్రైమ్ మిర్రర్)( విదేశాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాభివృద్ధితో పాటు విదేశీ భాషలపై పట్టు సాధించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకొచ్చే యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బుధవారం టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, తహసీల్దార్ సతీష్ కుమార్, టామ్‌కామ్ మేనేజర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.జర్మనీ, జపాన్, ఇజ్రాయెల్, గ్రీస్‌తో పాటు పలు యూరప్ దేశాల్లో నైపుణ్యం కలిగిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. నర్సింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ వంటి రంగాల్లో అధిక డిమాండ్ ఉందన్నారు. అర్హత, అనుభవం కలిగిన వారికి వారానికి 35 గంటల పని, నెలకు రూ. 2 లక్షల వరకు వేతనం లభించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మందమర్రిలోనే ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. జూన్ 10 నుంచి ఉదయం, సాయంత్రం విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టామ్‌కామ్‌కు ప్రభుత్వం రూ. 90 కోట్ల నిధులు కేటాయించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతోందన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో విదేశీ భాషలు నేర్చుకుంటే మెరుగైన అవకాశాలు లభిస్తాయని మంత్రి సూచించారు. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు తమ ఉద్యోగాలు, వేతనాలపై సంతృప్తిగా ఉన్నట్లు తనతో చెప్పారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగ భద్రతతో కూడిన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేరేడుచర్ల మండల ఎస్ఐ గా సైదిరెడ్డి బాధ్యతలు స్వీకరణ



క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (నేరేడుచర్ల) సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నూతన ఎస్ఐ గా సైదిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మిర్యాలగూడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సైదిరెడ్డి బదిలీపై నేరేడుచర్ల మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానిక పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎవరు అపోహలకు గురికా వద్దని కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఏడవ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలో లబ్ధిదారులు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల రాములు, మాజీ వైఎస్ ఎంపీపీ బొమ్మ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు పులిజ్వాల చంద్రకాంత్, దున్న సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన గుజ్జుల మహేష్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి) రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్మయి కొప్పుశెట్టి ని తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ బుధవారం వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం





క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్) రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గానుగుమార్ల తండా గ్రామపంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ప్లాంట్ ను బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. గ్రామ సర్పంచ్ బాణావత్ సేవ్య నాయక్ తో కలిసి ప్రారంభించారు. తండా ప్రజలు సాధారణ నీటిని తాగి రోగాల బారిన పడకుండా వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న పలు ఆలయాలను సందర్శించారు. దేవాలయాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. విద్యా వైద్యం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని చెప్పారు. నియోజకవర్గం లోని మండల కేంద్రాల్లో ఇప్పటికే పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు బాసటగా నిలిచామన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.

# ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో బుధవారం నాడు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడో రోజు విద్య వారోత్సవాలలో వార్షిక విద్యా సంవత్సరాల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల స్థలదాత గెంటేల నారాయణరావు మనవరాలు అన్నపూర్ణ విద్యార్థులను నగదు బహుమతులు మెమెంటోలతో కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఇతర అతిథుల చేతులమీదుగా సన్మానించారు. అదేవిధంగా వివిధ కంపెనీల్లో ప్లేస్ మెంట్ పొందిన విద్యార్థులను గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులు తీసుకున్న డా.సత్యవతి డా.సునంద డా.ఓంకార్ డా.డి.శ్రీనివాసు లను సన్మానించారు.అనంతరం పొలిటికల్ సైన్స్ - కామర్స్- సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులతో పరిశ్రమ అనుసంధానిత కోర్సుల పై జరిగిన అవగాహన సదస్సులో సర్పంచుల ప్రతినిధి గా కళాశాల పూర్వ విద్యార్థి , వెంకటాయ పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ పాల్గొని కళాశాల పూర్వ విద్యార్థిగా జ్ఞాపకాలను, పంచుకున్నారు. అనంతరం అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి, డా.శ్రీనివాస్ ఔన్నత్యాన్ని సన్మానాన్ని ప్రిన్సిపాల్స్ ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ సునంద, అనితకుమారి సర్వేశ్వరరావు, బంగారి, డా.రవివర్ధన్, యాలాద్రి వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబన సాదించాలి

### కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ యాన యాస్మిన్

**ఆత్మకూరు(ఎం)మే13/క్రైమ్ మిర్రర్:**ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వి సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ యాన యాస్మిన్ సూచించారు.బుధవారం ఆమె యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనము సందర్శించడం జరిగింది. అనంతరం సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ టి నాగిరెడ్డి,అడిషనల్ డిఆర్డిఓ జి సురేష్,ఎంపీడీవో రాములు నాయక్, ఏ పీ ఓ రమేష్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఇంజనరేష్,వి బి కే లావణ్య ఎపిఎం,సిసి కొమురయ్య వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



**13గండిపేట01 గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాజేంద్రనగర్‌లో జోనల్ ఆఫీస్‌లో పూజా కార్యక్రమంలో నిర్వహించి ఆఫీస్ ఛాంబర్ ఇనాగ్రేషన్ చేసుకోని మనందరికీ ఎప్పటికి అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇన్‌చార్జీ వై.శ్రీధర్ కోరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ తదితరులున్నారు.

## పందుల గిరి పార్థివదేహానికి నివాళులు

మునుగోడు క్రైమ్ మిర్రర్ మే 13 : మునుగోడు మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ 8 వ వార్డు సభ్యులు పందుల లింగస్వామి బాబాయి పందుల గిరి అనారోగ్యంతో బాధపడుతూ బుదవారం రోజు ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ పాలకూరి రమాదేవి భర్త నరసింహ గౌడ్ గిరి పార్థివదేహని సందర్శించి వార్డు సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు..కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..గ్రామస్థులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు..




## చెరువులలోని గుర్రపుడేక్కను వెంటనే తొలగించాలి : అర్కల కామేష్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్** బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం ఉదయం బాలాపూర్ మండలంలోనీ చందనం చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువులను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం చెరువుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చెరువులో విస్తరించిన గుర్రపుడేక్క, చెత్త చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని దీనివల్ల దోమలు, క్రిమి కీటకాలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారనీ గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ మాత్రం చెరువుల పర్యవేక్షణ విస్మరించి ప్రజల ఆరోగ్యాలతో,



ప్రాణాలతో చెలగాటమాడుతురనడానికి ఈ చెరువులే నిదర్శనం అన్నారు. చెరువులలో గుర్రపుడేక్క, చెత్త చెదారం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువులను వారం పది రోజులలో గుర్రపుడేక్క, చెత్త చెదారం నివారణకు చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలని, ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులంతా కలిసి ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూపేష్ గౌడ్, అనిల్ కుమార్ యాదవ్, సిద్ధాల బీరప్ప, సునీతబాలరాజ్, మాధవి, బిందు, లక్ష్మణ్, సంతోష్, యాదగిరిరెడ్డి, రవీందర్ రెడ్డి, చారి, రజాక్, సిద్ధల భారత్, దయానంద్, జగాల్ రెడ్డి, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్ కు ధన్యవాదాలు

### సి.సి రోడ్డు పూర్తి అయిన ఆనందంలో మారుతీ నగర్ కాలనీవాసులు

**ఎల్బీనగర్ మే 13, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** కొత్తపేట్ డివిజన్ పరిధిలో మారుతీ నగర్ శ్వేతా గార్డెన్స్ ఎదురుగా 35 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు పనులు పూర్తయిన సందర్భంగా కాలనీవాసుల ఆహ్వానం మేరకు కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ.. నాయకోటి పవన్ కుమార్ ను సాదరంగా ఆహ్వానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో మేలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బురద, నీటి నిల్వల సమస్యలకు ఇక శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా హైదర్‌గూడ నల్లపోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం





**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడలోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్, ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, మంగళ వాయిద్యాలతో అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, పుణ్యహవాచనం, రక్షాబంధన, దీపారధన, మండపారధన, వరుణకలావాహనం, హోమాలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు పూర్ణాతి, కలశ, ఉద్వసన, శిఖర అభిషేకం, తీర్థప్రసాద వితరణ, అనంతరం మధా2హ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం బస్తీలలోని మహిళలు మట్టికుండల్లో బోనాలను తయారు చేసి అమ్మవారికి ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. బ్యాండు వాయిద్యాలు, సిగసత్తుల నృత్యాసాలు, యువతియువకులు, చిన్నారుల కేరింతల మధ్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## జానమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న దైద రవీందర్

**నార్కట్ పల్లి క్రైమ్ మిర్రర్:**నార్కట్ పల్లిమండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తోడుసు జానమ్మ మృతి చెందడంతో అంతిమయాత్రలో పాల్గొని మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమరియు చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోడుసు వీరయ్య యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ముక్కామల శేఖర్ యాదవ్ పల్లె పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ గుండెల సత్తమ్మ, వార్డు మెంబర్ సైదిరెడ్డి, వెంకన్న, సత్తయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు





## మార్నింగ్ వాక్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆత్మకూరు(ఎం),మే13/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 9వ, 10వ, 12వ వార్డుల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ ఉదయం 6 గంటల నుంచే ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి వంటి సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ముందుగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, అనంతరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మార్నింగ్ వాక్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసిన సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం),మే13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగు కుంట గ్రామం బుధవారం రోజున గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కొరకు గ్రామ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి విన్నవించడం జరిగింది.గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, ఆత్మకూరు(ఎం)గ్రామ మాజీ సర్పంచ్ జన్నాయ కోడె నగేష్,నాయకులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,-ల్గొన్నారు.



# చెరువులను కాపాడండి...భవిష్యత్ తరాలకు నీరు నిల్వచేయండి

**చెరువుల సంరక్షణ తోనే గ్రామాలు సుభిక్షం**

**తెలంగాణ ప్రభుత్వానికి నల్లగొండ అరోరా లా కాలేజ్ విద్యార్థి నక్క శ్రీనివాస్ ఫిర్యాదు**

**జల వనరుల పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్**

**ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌ల రక్షణకు కఠిన చర్యలు కోరుతూ ఫిర్యాదు**

**పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**డ్రోన్ సర్వేలు, జిఐఎస్ మ్యాపింగ్‌తో చెరువులను రక్షించాలని డిమాండ్**

**రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేసిన లా విద్యార్థి**

**చెరువుల పరిరక్షణకు జిల్లాల వారీగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి**

**చెరువుల రక్షణకు ముందుకొచ్చిన యువ న్యాయ విద్యార్థి నక్క శ్రీనివాస్**

**ఆర్టికల్ 21, 48-ఏ, 51-ఏ (జీ)లను ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి ఫిర్యాదు**




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (పాలకీడు)** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్యపహాడ్ గ్రామానికి చెందిన నల్లగొండ అరోరా లా కాలేజ్ విద్యార్థి నక్క శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ జల వనరులపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైడ్రా కమిషనర్, రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ ‌ క్యాడ్ శాఖ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, తెలంగాణ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి బుధవారం నాడు అత్యవసర ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ నీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ జల వనరుల సంరక్షణ దృష్ట్యా ప్రజాప్రయోజన అంశంగా సమర్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జీవన విధానానికి ప్రాణాధారమైన చెరువులు, కుంటలు, వాగులు మరియు ఇతర జల వనరులు రోజురోజుకు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా భూగర్భ జలాల పునరుత్పత్తి, వర్షపు నీటి నిల్వ, పశువులు--పక్షులు--వన్యప్రాణుల జీవనాధారం మరియు గ్రామీణ పర్యావరణ పరిరక్షణకు కీలకమని పేర్కొన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడం, రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కోవడం, పశువులు మరియు వన్యప్రాణులకు తాగునీటి సమస్యలు ఏర్పడడం, వర్షాకాలంలో వరద ముప్పు పెరగడం వంటి తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ భూములు అక్రమంగా వ్యక్తుల ఆధీనంలోకి వెళ్తుండడం వల్ల భవిష్యత్ తరాలకు తీవ్రమైన నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యం చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణ అయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రభావశీలుల జోక్యంతో చెరువుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై ప్రత్యేక సర్వే నిర్వహించడం, ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లను అధికారికంగా గుర్తించడం, ఆక్రమణలను తొలగించడం, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం, ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, డ్రోన్ సర్వే, జిఐఎస్ మ్యాపింగ్ ద్వారా చెరువుల సరిహద్దులను డిజిటల్ రికార్డులుగా భద్రపరచడం వంటి పలు కీలక డిమాండ్లను ఆయన ప్రభుత్వానికి సూచించారు.అదేవిధంగా గ్రామ స్థాయిలో చెరువుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జల వనరుల రక్షణ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

# స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికి సెంటు భూమికి నోచుకోని కోట్లాదిమంది పేదల

**-- భూ పంపిణి ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుంది**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**చౌటుప్పల్, మే 13(క్రైమ్ మిర్రర్):**స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికి సెంటు భూమికి నోచుకోని పేదలు కోట్లాదిమంది ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు, దేశంలో భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ భూములను భూములను పంపిణి చేసిన నాడే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుందని వారు తెలిపారు.బుధవారం చౌటుప్పల మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల 8వ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని అనేక ఉద్యమాల ద్వారా దేశవ్యాప్తంగా భూమిలేని పేదలకు ఎర్రజెండా నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచినారని తెలిపారు. కానీ దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి పెట్టుబడిదారులకు, భూస్వాములకు, నయాదనికులకు అండగా ఉండి పేదల నుండి భూములను కొల్లగొడుతూ పరిశ్రమల పేరుతో, ఫాంహౌస్ పేరుతో, సేజ్ ల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగుచేసుకుని పేదలను మరింత నిరుపేదలుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. రానున్న కాలంలో భూస్వాములు, పెట్టుబడిదారులు ఆక్రమించుకున్న, పోగు చేసుకున్న భూముల మీద ఎర్రజెండాలు పాతి ఆ భూములను పేదలకు పంచుతామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా పాలకులకు లేదని విమర్శించారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేసి రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టంతో పాటు అనేక చట్టాలను రద్దు చేస్తూ ప్రజల హక్కులను హరిస్తున్నారని మరణించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు గత రెండున్నర సంవత్సరాల క్రితం అధికారం కోసం అనేక వాగ్దానాలు చేసి అమలు మాత్రము చేయడం లేదని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు, దళితులకు ఇస్తానన్న అంబేద్కర్ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 రూపాయలు, అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, మిగతా హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈనెల 18 ,19 తేదీలలో రామన్నపేటలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోవు కాలంలో తీసుకోబోవు ప్రజా పోరాటాలను రూపొందిస్తామని ఈ మహాసభలను, 18వ తేదీన రామన్నపేటలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో వ్యవసాయ కూలీలు, పేదలు, ఉపాధి హామీ కార్మికులు, చిన్న సన్న కారు రైతులు, కౌల్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందుగా సంఘం జెండాను వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకురాలు సంఘం సత్తమ్మ ఆవిష్కరించగా, ఈ మహాసభకు మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడిన అనంతరం 19 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మీసాల శ్రీను, యాట బాలరాజు, చింతల సుదర్శన్, పబ్బతి పుల్లయ్య, నేరడి మహేష్, జంగం అంజయ్య, కంచర్ల రూపమ్మ, సంజీవ రమేష్, అంతటి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.





## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మహాదేవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కదర్ల నాగరాజు నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ యువత సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, మహాదేవపూర్ వార్డు సభ్యులు పూసాల హరీష్ తదితరులు పాల్గొని నిశ్చితార్థ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)**ఇస్లాంపుర అంగన్వాడీ కేంద్రంలో 31 వార్డు కౌన్సిలర్ మహ్మద్ రాజియోద్దీన్ అధ్యక్షతన సీడీపీవో జయప్రద ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యము పప్పు నూనె గుడ్లు, పాలు బాలామృతము బాలామృతం ప్లస్సు మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగినది ఈ కార్యక్రమంలో తల్లులకు ఎండలు బాగా ఉన్నందున పిల్లలు తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని గర్భిణీ లు రోజు ఆకుకూరలు కూరగాయలు,పండ్లు,పాలు విశ్రాంతి తీసుకోవాలని తల్లులకు అవగాహన కలిగించినది 3 1వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రాజియోద్దీన్ సీడీపీవో జయప్రద, సూపర్వైజర్ మమత, అంగన్వాడి టీచర్స్ , సుధ,గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యా వారోత్సవాల్లో పాల్గొన్న మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక విద్యా వారోత్సవాల్లో మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులతో కలిసి వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బాను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలు

### పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో మిఠాయిలు పండ్లు పంపిణీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ రవిశంకర్**

గురుదేవ్ రవిశంకర్ ప్రపంచ ప్రఖ్యాత మానవతావాది, ఆధ్యాత్మికవేత్త, శాంతి దూత. వ్యక్తిగతంగా, సామాజికంగా మార్పు అనేది శారీరక, మానసిక ఆరోగ్యం ద్వారా జరగాలనే గురుదేవుల సంకల్పం ప్రపంచవ్యాప్తంగా 182 దేశాలలో ఒక విప్లవంగా మారి 100 కోట్లకు పైగా ప్రజల జీవితాలలో చక్కని మార్పును తీసుకువచ్చింది రవిశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 'ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' టీచర్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో గురూజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు విద్యార్థులచే, యువకులచే, గ్రామ పెద్దలతో యోగా, మెడిటేషన్, సుదర్శన క్రియ కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువత ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా ఉంటూ, సుదర్శన క్రియ మరియు యోగా వంటి సాధనల ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని పిలుపునిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని,దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, ఉరుమడ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు సైదులు, వార్డ్ మెంబర్లు పాకాల దినేష్, మెడబోయిన స్వాతి శ్రీను, బోయ స్వామి, గుత్తా రవీందర్ రెడ్డి,గంగపురం వెంకన్న ,ఉయ్యాల మల్లేష్ ,మాదగాని నరేష్ ,పల్లపు రామకృష్ణ, జనగాం స్వామి మరియు ఉరుమడ్ల హాకీ క్రీడా వాలంటీర్ గంగపురం రాములు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రవిశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గురుపూజోత్సవం నిర్వహించి 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం గ్రామంలోని చిన్నపిల్లలకు విద్యార్థులకు మిఠాయిలు పండ్లు , స్నాక్స్ పంచారు

# సర్పంచులు పాఠశాలలపై పూర్తిగా అవగాహన కల్పించుకోవాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** బడి యొక్క పూర్తి బాధ్యత సర్పంచుల దే అని ఆర్డీఓ శ్రీదేవి అన్నారు.మునుగోడు మండల కేంద్రం రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఈనెల 11 నుండి 17వరకు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గస్థాయి సర్పంచుల మరియు మున్సిపల్ చైర్మన్ ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం సమావేశం రైతు వేదికలో నిర్వహించబడింది. చండూరు ఆర్డిఓ శ్రీదేవి,మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు చండూరు,నాంపల్లి,మర్రిగూడ గట్టుపల్ మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు,ఎంఈవోలు ,గ్రామ సర్పంచులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచులకు విద్యాశాఖలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సర్పంచులు కూడా తమకున్న సందేహాలను అడిగి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆర్డిఓ మాట్లాడుతూ ప్రతి గ్రామ సర్పంచ్ కూడా పాఠశాలల మీద పూర్తి అవగాహన కల్పించుకొని పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. గ్రామంలోని విద్యార్థులు అందరూ కూడా పాఠశాలలో చేరే విధంగా చూడాలని గ్రామ సర్పంచులను కోరారు. బడి యొక్క పూర్తి బాధ్యత గ్రామ సర్పంచ్ దే అని,బడిని మీ యొక్క సేవలు ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీడీవో గంగుల యుగేందర్ రెడ్డి,మునుగోడు ఎమ్మార్వో నేలపట్ల నరేష్,వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు టీ మల్లేశం, సుధాకర్ రెడ్డి మల్లికార్జున రావు, అమృతా దేవి, శారద, ఎమ్మార్సీ, సియార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండల్లో దాహార్తిని తీర్చిన వాసవి వెల్ఫేర్ అసోసియేషన్









### మణికొండ బస్ స్టాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** మండుతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు చల్లని ఉపశమనం కలిగించేందుకు వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మణికొండ బస్ స్టాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బస్ స్టాప్ వద్దకు వచ్చే ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు మరియు ప్రజలకు చల్లని మజ్జిగ అందించి వారి దాహార్తిని తీర్చారు. ఈ సేవా కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. సమాజ సేవే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు అభినందించారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**-సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**

**-మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**

**-వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి**



**చౌటుప్పల్, మే 13, క్రైమ్ మిర్రర్ :** రైతు ముంగింట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమం బుధవారం చౌటుప్పల్ మండలంలోని రైతువేదిక లో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డా. ప్రభావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ వింటర్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ...వచ్చే వానాకాలంలో సాగు చేసే ప్రధాన పంటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను,సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ముఖ్యంగా వరిలో సన్న ధాన్యం రకలైనా బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కే ఎన్ ఎం 1638, డబ్ల్యూ జి ఎల్ 44 సిద్ధి , హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను సాగు చేసి అధిక దిగుబడితో పాటు ప్రభుత్వం ఇచ్చే క్వింటాలు కు 500 రూపాయల బోనస్ పొందవచ్చాన్నారు. మరియు ఎం టి యు 1010, కే ఎన్ ఎం 118, వంటి దొడ్డు రకాలను సాగు చేసి గ్రేడ్ ఏ క్రింద మద్దతు ధర పొందవచ్చున్నారు. యూరియా వాడకం తంగ్గించి నానో యూరియా వాడాలన్నారు, యూరియా ను ఏకారినికి 2 బస్తాలకు మించి వాడొద్దాన్నారు,వరి లో ముఖ్యంగా కాండం తొలిచే పురుగు నివారణకు నాటు పెట్టడానికి వారం రోజుల ముందు ఒక సెంట్ నారుమడికి 2 కిలోల కార్బొ ఫురాన్ 4జి గుళికలు వేయాలని రైతులకు సూచించారు. నాటు పెట్టిన 15 రోజులకు ఒకసారి ఏదైనా పురుగు మందు స్ప్రే చేసినట్లయితే మొగి పురుగు నుండి పంటను కాపాడవచ్చున్నారు.దోమపోటు నివారణకు కాళిబాటలు తీయాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. శాస్త్రవేతలు, వ్యవసాయ ధికారుల సూచనల మేరకు విత్తణాలు, ఎరువులు వాడాలన్నారు, ప్రతి రైతు భూసారా పరీక్షలు చేసియించు కోని ఫలితాల ఆధారంగా ఎరువులు వాడి సాగు ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడిని పొందాలన్నారు. రైతులంతా సేంద్రియ వ్యసాయం వైపు మల్లాల్సిన సమయం వచ్చి దన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ..ఒక ఎకరా వరికి సరిపడే నీటితో 3 ఎకరాల ఆయిలపామ్ మరియు కూరగాయలు సాగు చేసి నీకారాదాయం అధికంగా పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వైస్ చైర్మన్ చేన్నగోని అంజయ్య పాల్గొని మాట్లాడుతూ.. శాస్త్ర వేత్తల సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాచన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి,పొల్లేపల్లి లక్ష్మీ,రెడ్డి బావి సర్పంచ్ నందగిరి వెంకట్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో జరిగిన, వివాహ వేడుకకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శివన్నగూడెం వాస్తవ్యులు మోరే నర్సింహా ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, ఆయన ప్రథమ పుత్రిక వైష్ణవి వివాహానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శివన్నగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గిరి, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ముడిగే నర్సింహా, వార్డు మెంబర్ పూల సతీష్‌తో పాటు, కాంగ్రెస్ నాయకులు వరికుప్పల ఎల్లయ్య, జిల్లగొని నరసింహ, ఊరిపక్క మహేందర్, నందికంటి శేఖర్ రెడ్డి, సత్తయ్య, మండల గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తల కార్యక్రమం

**-రైతులు సద్వినియోగం చేసుకోవాలి...**

**-మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**



**చౌటుప్పల్, మే 13, క్రైమ్ మిర్రర్ :** "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా నేడు గురువారం ఉదయం 9:30 గంటల నుండి మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు బుధవారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ఏఎంసి చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిలర్స్, ఏఎంసి డైరెక్టర్స్, సింగిల్ విండో చైర్మన్ , వైస్ చైర్మన్ లతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. మల్కాపురం, ఎల్లగిరి, దేవాలమ్మ నాగారం క్లస్టర్ గ్రామాలలోని రైతులు , సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు,ప్రజా ప్రతినిధులు, విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 569 మార్కులు సాధించిన గుండమల్ల అక్షితకు సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, మే 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల విధ్యార్థిని గుండమల్ల అక్షిత పదవ తరగతిలో 569 మార్కులతో ప్రతిభ కనబర్చినది. వారి ఇంటి వద్ద 13వ వార్డులో ఘన సత్కారం చేసి పలువురు సన్మానించడం జరిగింది. విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని విద్యనే అన్నింటికి మూలమని సాంఘిక ఆర్థిక సామాజిక అసమానతలకు విద్య ద్వారానే పరిష్కారం దొరుకుతుందని, నిరంతరం శ్రమించడం వల్లనే ఉన్నత ఫలితాలు సాధిస్తారని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మీ దగ్గర నుండి ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్యనే అన్నింటికీ మూలాధారమని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందని ప్రతి ఒక్కరు గ్రహించి చదువుపై దృష్టి పెట్టి సాధించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరి తల్లిదండ్రులు గుండమఎల్ల లింగస్వామి - సరిత మరియు మందుగుల శ్రీనివాసులు, ఈసం శివకుమార్, గుండమల్ల బలరాం, గుండమల్ల మల్లేష్, గుండమల్ల అశోక్, ఈసం సైదులు, ఈసం కిరణ్, కట్ట నర్సింగరావు, సంద శ్రీకాంత్, గుండమల్ల కిరణ్, గుండమల్ల నారాయణ, గుండమల్ల నాగరాజు, మందుగుల గంగయ్య, గుండమల్ల హరీష్, గుండమల్ల లక్ష్మమ్మ, కట్ట అండాలు, మందుగుల సత్యలక్ష్మి, గుండమల్ల స్వరూప చిన్న, మందుగుల సంగీత, మందుగుల సావిత్రి, ఈసం కౌసల్య, కంచి మంజుల, గుండమల్ల పద్మ, గుండమల్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



**చౌటుప్పల్, మే 13, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల పట్టణం విశ్వకర్మ కాలనీలో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు .ప్రతిష్ట మహోత్సవానికి ఈశ్వరీ మాత పీఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వాములు విచ్చేసి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని జరిపించారు. దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిషన్ సభ్యులు కాసోజు శంకరమ్మ,మున్సిపల్ ఛైర్ పర్సన్ మోదుగుల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,ఏసీపీ హైదరాబాద్ కె ఎం కిరణ్ కుమార్ చారి,మనుమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరి కిషోర్ కుమార్, దేవాలయ కమిటీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, పంతంగి నగేష్, ముటుకులోజు శ్రవణ్,చిట్టిబాబు, దేవరకొండ నరసింహాచారి,దాసోజు సంపూర్ణచారి, ముమ్మడి శ్రీనివాసాచారి,సంతోష్ కుమార్,పోలోజు నాగేష్,పాండు చారి,శానగొండ రాజు,గోవర్ధన్ చారి,పెరికేటి నగేష్, ఎర్రోజు యాదగిరి చారి, సభ్యులు పాల్గొన్నారు .

## హుజూర్ నగర్ ఎస్ఐ గా నరేష్ బాధ్యతలు స్వీకరణ



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్** హుజూర్ నగర్ నూతన ఎస్ఐ గా చలికంటి నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలో నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్ సెంటర్ లో చిన్నారులకు వేసవి శిబిరం





**సంస్థాన్ నారాయణపురం, మే 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల రాచకొండ గుట్టల మధ్యనున్న బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్ సెంటర్ అరబిందో ఆశ్రమంలో చిన్నారులకు వేసవి శిబిరం బుధవారం ప్రారంభించారు. సిద్ధ సమాధి యోగ ఆచార్యులు రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో కిషోరా సిద్ధ సమాధి యోగ శిక్షణ నిచ్చేందుకు అర్ధమండలం 21 రోజుల శిక్షణా శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. 10 నుంచి 16 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలకు ఈ శిబిరంలో ఆచార్య సౌజన్య లక్ష్మీ మాతాజీ ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ప్రశాంతమైన ప్రకృతి మధ్యన శిబిరంలో పాల్గొన్న చిన్నారులను తెల్లవారు జామున 4:30కే నిద్రలేపి సూక్ష్మ వ్యాయామాలు ధ్యానం యోగ సాధనలో శిక్షణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతిలో పండించిన పదార్థాలతో అల్పాహారం భోజనం అందిస్తున్నారు. తాము తిన్న పల్లెలను తామే శుభ్రం చేసేలా అందరితో నేలపై సహపంక్తి భోజనం చేసేలా శిక్షణ ఇస్తున్నారు. చుట్టూ ఉన్న గుట్టలపై ట్రెక్కింగ్ చేయిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువును పీలుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అడవిలో కాలిబాటన నడిపిస్తున్నారు. సెల్ ఫోను టీవీ తెరలకు అలవాటు పడకుండా కథలు చెబుతున్నారు పాటలు పాడిస్తున్నారు ఆటలు ఆడిస్తున్నారు సనాతన ధర్మం గురించి వివరిస్తున్నారు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేయిస్తున్నారు. 21 రోజుల శిక్షణలో పిల్లలను అంతర్గతంగా శుద్ధి చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు శిబిరం నిర్వాహకుడు రవీందర్ బాపూజీ తెలిపారు. బ్రీత్ అరబిందో ఆశ్రమం వ్యవస్థాపకుడు అరవింద్ రెడ్డి, మేనేజర్ సలాం ఆజాదులు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెల్లాపూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 13:** పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ లచ్చిరామ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరై శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబ్జీ, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, సంపత్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి భావంతో ప్రార్థనలు నిర్వహించారు.



# భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ**

**చౌటుప్పల్, మే 13, క్రైమ్ మిర్రర్ :** స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికి సెంటు భూమికి నోచుకోని పేదలు కోట్లాదిమంది ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు.దేశంలో భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ భూములను భూములను పంపిణీ చేసిన నాడే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుందని వారు తెలిపారు.బుధవారం చౌటుప్పల మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల 8వ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని అనేక ఉద్యమాల ద్వారా దేశవ్యాప్తంగా భూమిలేని పేదలకు ఎర్రజెండా నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచినారని తెలిపారు. భూములను రానున్న కాలంలో భూస్వాములు, పెట్టుబడిదారులు ఆక్రమించుకున్న, పోగు చేసుకున్న భూముల మీద ఎర్రజెండాలు పాతి ఆ భూములను పేదలకు పంచుతామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలన్నారు.మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టంతో పాటు అనేక చట్టాలను రద్దు చేస్తూ ప్రజల హక్కులను హరిస్తున్నారని మరణించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు గత రెండున్నర సంవత్సరాల క్రితం అధికారం కోసం అనేక వాగ్దానాలు చేసి అమలు మాత్రము చేయడం లేదని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు, దళితులకు ఇస్తానన్న అంబేద్కర్ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 రూపాయలు, అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, మిగతా హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈనెల 18వ తేదీన రామన్నపేటలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో వ్యవసాయ కూలీలు, పేదలు, ఉపాధి హామీ కార్మికులు, చిన్న సన్న కారు రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ మహాసభకు మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడిన అనంతరం 19 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మీసాల శ్రీను, యాట బాలరాజు, చింతల సుదర్శన్, పబ్బతి పుల్లయ్య, నెరడి మహేష్, జంగం అంజయ్య, కంచర్ల రూపమ్మ,సంజీవ రమేష్, అంతటి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.







# నవ సమాజ నిర్మాణంలో ఉన్నత విద్యాసంస్థల పాత్ర గణనీయం




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 13:** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల మూడవ రోజు ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, అధ్యాపకులు మరియు కళాశాలకు సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చిన సంస్థల ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు. కళాశాలలోని ముప్పై ఆరు మంది విద్యార్థినులకు అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ తరపున ప్రతి ఒక్కరికీ ముప్పై వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్ మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఈ స్కాలర్షిప్ ఐదు సంవత్సరాల పాటు కొనసాగనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని ఫౌండేషన్ ప్రతినిధులను కళాశాల తరపున సన్మానించారు.అదేవిధంగా కళాశాలలో ఆచార్యులుగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్ మహంతయ్య, ప్రొఫెసర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ విజయలను కూడా ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ సంగారెడ్డి ప్రతినిధి కృష్ణ మాట్లాడుతూ పేద బాలికలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. సంస్థల సామాజిక బాధ్యత నిధులతో ఈ స్కాలర్షిప్ పథకాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఈ అవకాశాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు. "నవ సమాజ నిర్మాణంలో ఉన్నత విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమైంది. విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందితేనే సమాజ నిర్మాణం సక్రమ దిశలో సాగుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం కళాశాల తరపున జాతీయ సేవా పథకం కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అవని సహస్ర కులకర్ణి, సిహెచ్ రాకేష్‌లను సన్మానించారు. వీరు ఒడిశాలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరం, త్రివేంద్రం మరియు కర్ణాటకలో జరిగిన అంతర్రాష్ట్ర శిబిరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, జాతీయ సేవా పథకం అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ అధికారులు పాల్గొన్నారు.

# బండి భగిరద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి : స్రవంతి రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మైనర్ బాలికపై జరిగిన అరాచకానికి బాధ్యుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి డిమాండ్ చేశారు.. బేటీ బచావో - బేటీ పడావో" అని చెప్పే నినాదాలు ఎక్కడ? ఒక మైనర్ బాలికపై అఘాయి త్యం జరిగితే ఐదు రోజులైనా పోలీసులు స్పందించకపోవడం దారుణం అని మండిపడ్డారు..కాంగ్రెస్ - బీజేపీ దోస్తీతో నేరస్థులను కాపాడుతున్నారా మహిళా భద్రతపై రాజీ పడొద్దు . నేరస్థులకు శిక్ష పడాల్సిందే అన్నారు.మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. న్యాయం చనిపోకూడదు, వ్యవస్థ తలదించుకోకూడదు. అధికార బలంతో తప్పును కప్పిపుచ్చే ప్రయత్నాలను అడ్డుకుందాం. తెలంగాణ ఆడబిడ్డలకు అండగా నిలుద్దాం అని పాల్వాయి స్రవంతి రెడ్డి పిలుపునిచ్చారు.